# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

**1.** పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ ఇటీవల ఏ సంస్థపై నిషేధం విధించింది?

ఎ) జమాత్ ఉద్ దవా బి) ఫలాహె ఇన్సానియత్ సి) జైషే మహ్మద్

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి మాత్రమే 4) అన్నీ

**2.** వాతావరణ మార్పుల కారణంగా అంతరించిపోయిన తొలి క్షీరదంగా 'బ్రాంబిల్ కే మెలోమిస్' అనే ఎలుక జాతిని ఏ దేశ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది?

1) జర్మనీ 2) చైనా 3) ఇటలీ 4) ఆస్ట్రేలియా

**3.** భారత్, పాకిస్థాన్ సరిహద్దుల మధ్య ప్రవహిస్తున్న సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ఉద్దేశించిన సింధు జలాల ఒప్పందంపై భారత్, పాకిస్థాన్ ఎప్పుడు సంతకాలు చేశాయి?

1) 1960, ఆగస్టు 19 2) 1960, సెప్టెంబరు 19

3) 1960, అక్టోబరు 19 4) 1960, నవంబరు 19

**4.** 2019, ఫిబ్రవరి 25న అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో ప్రదానం చేసిన 91వ ఆస్కార్ అవార్డుల్లో ఉత్తమ విదేశీ భాషా చిత్రం పురస్కారం పొందిన 'రోమా' ఏ దేశానికి చెందిన చిత్రం?

1) మెక్సికో 2) ఫ్రాన్స్ 3) ఇటలీ 4) జర్మనీ

**5.** జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ అధినేత మసూద్ అజహర్‌ను ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలని భద్రతా మండలిని ఇటీవల ఏ దేశం కోరింది?

1) అమెరికా 2) బ్రిటన్ 3) ఫ్రాన్స్ 4) అన్నీ

**6.** 1971 భారత్-పాక్ యుద్ధం తర్వాత కుదిరిన సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య సంఝౌతా ఎక్స్‌ప్రెస్ రైలు సేవలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?

1) 1973, జులై 22 2) 1974, జులై 22

3) 1975, జులై 22 4) 1976, జులై 22

**7.** ఆఫ్రికన్ యూనియన్ సంస్థ ఛైర్‌పర్సన్‌గా 2019, ఫిబ్రవరిలో ఎవరు ఎన్నికయ్యారు?

1) ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్‌సీసీ

2) రువాండా అధ్యక్షుడు పాల్ కగామే

3) జింబాబ్వే అధ్యక్షుడు ఎమర్సన్ మంగాగ్వా

4) దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా

**8.** ఇటీవల సౌదీ అరేబియా భారత హజ్ కోటాను 1.75 లక్షల నుంచి ఎంతకు పెంచింది?

1) 1.80 లక్షలు 2) 1.90 లక్షలు

3) 2 లక్షలు 4) 2.10 లక్షలు

**9.** 2019, ఫిబ్రవరి 21న ఏ నగరంలోని చౌక్ బజార్ ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 70 మంది సజీవ దహనమయ్యారు?

1) లాహోర్ 2) ఢాకా 3) జకార్తా 4) టెహ్రాన్

**సమాధానాలు:** 1-3; 2-4; 3-2; 4-1; 5-4; 6-4; 7-1; 8-3; 9-2.

## జాతీయం

**1.** ఏ దేశానికి చెందిన భారీ రక్షణ పరికరాల ఉత్పత్తి సంస్థ లాక్‌హీడ్ మార్టిన్‌తో కలిసి ఎఫ్-21 ఫైటర్ జెట్‌ను తయారుచేసేందుకు ఇటీవల భారత్ ఒప్పందం కుదుర్చుకుంది?

1) అమెరికా 2) ఫ్రాన్స్ 3) రష్యా 4) ఇంగ్లండ్

**2.** తేజస్ యుద్ధ విమానంలో ప్రయాణించిన (కోపైలట్‌గా వ్యవహరించారు) తొలి మహిళగా ఇటీవల ఎవరు రికార్డులకెక్కారు?

1) పీవీ సింధు 2) సైనా నెహ్వాల్ 3) సానియా మీర్జా 4) మేరీకోమ్

**3.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) వస్తు సేవల పన్ను (జీఎస్టీ) మండలి 33వ సమావేశాన్ని 2019, ఫిబ్రవరి 24న దిల్లీలో నిర్వహించారు.

బి) నిర్మాణంలో ఉన్న ఇళ్లపై జీఎస్టీ శాతాన్ని 12 నుంచి 5 శాతానికి, అందుబాటు ధరల్లో ఉన్న ఇళ్లపై పన్నును 8 నుంచి 1 శాతానికి తగ్గిస్తూ ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

సి) ఈ నిర్ణయం 2019, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుంది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఏదీ సరికాదు 4) పైవన్నీ

**4.** అయిదేళ్ల పదవీకాలం ముగియనుండటంతో ప్రధాని నరేంద్ర మోదీ 2019, ఫిబ్రవరి 24న తన చివరి మన్‌కీ బాత్ ప్రసంగాన్ని చేశారు. ఇది ఎన్నో ప్రసంగం?

1) 51 2) 52 3) 53 4) 54

**5.** 'ప్రధానమంత్రి రైతు గౌరవ నిధి (పీఎం-కిసాన్)' పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తర్ ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఏ రోజున ప్రారంభించారు?

(తొలి విడతగా 1.01 కోట్లమంది రైతుల ఖాతాల్లోకి రూ.2,000 చొప్పున డబ్బును ఆయన బదిలీ చేశారు)

1) 2019, ఫిబ్రవరి 21 2) 2019, ఫిబ్రవరి 22

3) 2019, ఫిబ్రవరి 23 4) 2019, ఫిబ్రవరి 24

**6.** రైల్వేకు సంబంధించిన సమస్త సమాచారాన్ని ఒకేచోట అందించే 'రైల్ దృష్టి డ్యాష్ బోర్డు'ను రైల్వేశాఖ మంత్రి పియూష్ గోయల్ దిల్లీలో ఎప్పుడు ప్రారంభించారు?

1) 2019, ఫిబ్రవరి 25 2) 2019, ఫిబ్రవరి 26

3) 2019, ఫిబ్రవరి 27 4) 2019, ఫిబ్రవరి 28

**7.** కుల, మతరహిత గుర్తింపు ధ్రువీకరణ పత్రాన్ని అధికారికంగా పొందిన తొలి వ్యక్తిగా ఏ రాష్ట్రానికి చెందిన ఎంఏ స్నేహ (35) ఇటీవల అరుదైన గుర్తింపు పొందారు?

1) కర్ణాటక 2) తమిళనాడు 3) మహారాష్ట్ర 4) ఉత్తర్ ప్రదేశ్

**8.** ఇటీవల దిల్లీలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచ కప్‌లో మూడు స్వర్ణాలు సాధించిన భారత్ ఏ దేశంతో కలిసి సంయుక్త అగ్రస్థానంతో టోర్నీని ముగించింది?

1) ఫ్రాన్స్ 2) ఇటలీ 3) హంగేరి 4) డెన్మార్క్

**సమాధానాలు:** 1-4; 2-1; 3-4; 4-3; 5-4; 6-1; 7-2; 8-3.

## రాష్ట్రీయం

**1.** పంజాబ్ విశ్వవిద్యాలయంలోని కేంద్ర శాస్త్ర, సాంకేతిక విభాగం ఆధ్వర్యంలో పనిచేసే సెంటర్ ఫర్ పాలసీ రిసెర్చ్ (సీపీఆర్) దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం పరిశోధన, నవకల్పనల పేటెంట్ల దరఖాస్తుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ దేశంలో వరుసగా ఏయే స్థానాల్లో నిలిచాయి?

1) 1, 7 2) 3, 9 3) 5, 11 4) 7, 13

www.eenadupratibha.net

**2.** కెనడాలోని మాంట్రియల్‌కి చెందిన 'న్యూసిటీస్' సంస్థ నిర్వహించిన 'వెల్ బీయింగ్ సిటీ' అవార్డుల పోటీలో 'ఆర్థికాభివృద్ధి - అవకాశాలు' కేటగిరీలో ఏ నగరం ప్రపంచంలోనే మొదటి ర్యాంక్ సాధించింది?

1) అమరావతి, ఆంధ్రప్రదేశ్ 2) షికాగో, అమెరికా

3) జుబ్‌జానా, స్లోవేనియా 4) పుణె, మహారాష్ట్ర

**3.** రాజధాని అమరావతిలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిపాలన నగర నిర్మాణానికి ఎంత మొత్తంతో రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) రూపొందించిన సమగ్ర ఆర్థిక ప్రణాళికను ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది?

1) రూ. 45,343 కోట్లు 2) రూ. 55,343 కోట్లు

3) రూ. 65,343 కోట్లు 4) రూ. 75,343 కోట్లు

**4.** పౌర సేవలను సకాలంలో సమర్థంగా అందిస్తున్నందుకు 'డిజిటల్ ఇండియా - 2018' అవార్డుల్లో 'ఔట్ స్టాండింగ్ ఇనీషియేటివ్' విభాగంలో ప్లాటినమ్ ఐకాన్ పురస్కారాన్ని ఇటీవల ఏ నగరపాలక సంస్థ గెలుచుకుంది?

1) తిరుపతి 2) వరంగల్ 3) విశాఖపట్నం 4) హైదరాబాద్

**5.** 2019, ఫిబ్రవరి 22న ఎంత మొత్తంతో 2019 - 20 సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించారు?

1) రూ. 1,80,017 కోట్లు 2) రూ. 1,81,017 కోట్లు

3) రూ. 1,82,017 కోట్లు 4) రూ. 1,83,017 కోట్లు

**6.** పెద్దగట్టు (గొల్లగట్టు) లింగమంతుల స్వామి జాతరను తెలంగాణలోని ఏ జిల్లాలో నిర్వహిస్తారు?

1) కామారెడ్డి 2) ఖమ్మం 3) సూర్యాపేట 4) ఆదిలాబాద్

**7.** బయో ఏషియా - 2019 సదస్సును ఏ నగరంలో నిర్వహించారు?

1) విశాఖపట్నం 2) బెంగళూరు

3) హైదరాబాద్ 4) చెన్నై

**8.** ఏ రాష్ట్ర పరిధిలోని కేజీ బేసిన్‌లో ఇటీవల పరిశోధకులు కొత్తగా మీథేన్ హైడ్రేట్స్‌ను కనుక్కున్నట్లు ప్రకటించారు?

1) పశ్చిమ్ బంగ 2) ఆంధ్రప్రదేశ్

3) మహారాష్ట్ర 4) గుజరాత్

**9.** రైల్వే మంత్రి పియూష్ గోయల్ విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా ఏర్పడనున్న ఈ రైల్వే జోన్ పరిధిలోకి కింది ఏ డివిజన్ రాదు?

1) విజయవాడ 2) నాందేడ్ 3) గుంతకల్లు 4) గుంటూరు

**సమాధానాలు:** 1-3; 2-1; 3-2; 4-4; 5-3; 6-3; 7-3; 8-2; 9-2.

## ఇతరాలు

**1.** ప్రో వాలీబాల్ లీగ్ తొలి సీజన్ విజేతగా ఏ జట్టు నిలిచింది?

1) చెన్నై స్పార్టన్స్ 2) యు ముంబా వాలీ

3) హైదరాబాద్ బ్లాక్ హాక్స్ 4) కొచి బ్లూ స్పైకర్స్

**2.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ప్రధాని నరేంద్ర మోదీ 2019, ఫిబ్రవరి 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు దక్షిణ కొరియాలో పర్యటించారు. ప్రధాని హోదాలో మోదీ ఈ దేశాన్ని పర్యటించడం ఇది రెండోసారి.

బి) ప్రధాని మోదీ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ఆరు అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

సి) అంతర్జాతీయ సంబంధాలను మెరుగుపరిచేందుకు కృషి చేయడంతోపాటు ప్రపంచ ఆర్థికాభివృద్ధికి పాటుపడినందుకు గుర్తింపుగా దక్షిణ కొరియాకు చెందిన సియోల్ పీస్ ప్రైజ్ ఫౌండేషన్ ప్రధాని మోదీకి ప్రతిష్ఠాత్మక సియోల్ శాంతి పురస్కారాన్ని అందించింది.

డి) ఈ పురస్కారం కింద లభించిన 2 లక్షల డాలర్ల నగదు బహుమతిని 'నమామి గంగే' పథకానికి మోదీ విరాళంగా ఇచ్చారు.

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) ఎ, సి, డి 4) పైవన్నీ

**3.** పనికిరాని తుక్కు, పారిశ్రామిక వ్యర్థాలతో ఇటీవల ఏ నగరంలో ప్రపంచంలోని ఏడు వింతలతో 'వండర్స్ ఆఫ్ ది వరల్డ్ పార్క్' ను ఏర్పాటు చేశారు?

1) ముంబయి 2) దిల్లీ 3) కోల్‌కతా 4) అహ్మదాబాద్

**4.** 2018 సంవత్సరానికి పీవీ నరసింహారావు జీవన సాఫల్య పురస్కారాన్ని ఇటీవల ఎవరికి ప్రదానం చేశారు?

1) సోనియా గాంధీ 2) ప్రణబ్ ముఖర్జీ

3) మన్మోహన్‌సింగ్ 4) నరేంద్ర మోదీ

**సమాధానాలు:** 1-1; 2-4; 3-2; 4-3.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**